# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి




## ఆత్మహత్యా యత్నాన్ని అడ్డుకున్న ధర్మపురి పోలీసులు



**ప్రజాపక్షం/ధర్మపురి :** కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించిన వ్యక్తిని ధర్మపురి పోలీసులు అడ్డుకుని ప్రాణాలు కాపాడిన సంఘటన ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది.ఎస్సై గురుక మహేష్ కథనం మేరకు మండలంలోని జైన గ్రామానికి చెందిన వ్యక్తి ఉదయం ఇంట్లో కుటుంబంలో జరిగిన గొడవతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకునేందుకు ఇంట్లో నుండి వెళ్ళిపోయాడు.వెళ్లే ముందు తన భార్యకు వాట్సాప్ లో వాయిస్ మెసేజ్ ద్వారా విషయం తెలిపాడు.దీంతో భార్య వెంటనే ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి కి సమాచారం అందించగా తక్షణం స్పందించిన సీఐ ఎస్సై మహేష్,క్రైమ్ కానిస్టేబుల్ కిరణ్ లను సదరు వ్యక్తి మొబైల్ లొకేషన్ ఆధారంగా గాలింపు జరపాలని ఆదేశించారు. గాలింపు లో భాగంగా సదరు వ్యక్తి మద్యం సేవించిన స్థితిలో రాయపట్నం గోదావరి నది గట్టు వద్దకు వెళ్లి ఆత్మహత్యకు ప్రయత్నిస్తుండగా ఎస్సై, పీసీ లు అతడి ప్రయత్నాన్ని అడ్డుకుని ప్రాణాపాయం నుండి తప్పించారు.అనంతరం అతనికి కౌన్సెలింగ్ ఇచ్చి భార్యకు సురక్షితంగా అప్పగించారు.సకాలంలో స్పందించి వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసులకు కుటుంబసభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

### కళ్యాణకట్టల్లో భక్తుల నుంచి
# నగదు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

### దేవస్థానం ఇఒ హెచ్చరిక

**ప్రజాపక్షం/వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కళ్యాణకట్టల్లో భక్తుల నుంచి నగదు వసూళ్లకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడంపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి స్పందించారు. గత రెండు మూడు రోజులుగా కళ్యాణకట్టల్లో విధులు నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణులు భక్తుల వద్ద నుంచి నగదు అడుగుతున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు ప్రచారంలోకి రావడం వల్ల దేవస్థానం ప్రతిష్ఠకు భంగం కలుగుతోందని పేర్కొన్నారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయకుండా నేరుగా దేవస్థానం కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే తగిన విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా కళ్యాణకట్టల్లో విధులు నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణులను ఈవో తన కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నగదు డిమాండ్ చేయరాదని స్పష్టం చేశారు. ఇటువంటి ఘటనలు మరోసారి పునరావృతమైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ ఈవోలు జయకుమారి, శ్రీ నాగుల మహేష్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, రాజేందర్, ఆలయ ఉద్యోగులు మరియు నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.



### మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని
# వీక్షించిన నగర మేయర్



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ నగరంలోని 23వ డివిజన్ సీతారాంపూర్ సూర్యనగర్ కాలనీలో 61వ బూత్ అధ్యక్షుడు కాల్వల జితేందర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి నెల నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా దేశ ప్రజలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ, దేశాభివృద్ధి, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ, యువత పాత్ర, స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటి అనేక అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని వీక్షించి అందులోని సందేశాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ అధ్యక్షుడు పాదం శివరాజ్, బూత్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, చొల్లేటి యుగేందర్ రెడ్డి, కొత్త సతీష్ రెడ్డి, రాజిరెడ్డి, మోహన్, వెలిచాల రవీంద్ర, ద్యావ సత్యనారాయణ, గోపాల్ చారి, సంతోష్ కుమార్, హర్షవర్ధన్, దాడి పవన్ తో పాటు అధిక సంఖ్యలో డివిజన్ వాసులు పాల్గొన్నారు.

### పేదలకు ఎన్నో పథకాలను
# అందించిన ఘనత కాంగ్రెస్‌ది

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** పేదలకు ఎన్నో పథకాలను కాంగ్రెస్ పార్టీ లబ్ధిదారులకు అందిస్తుందని పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దేవరాజు అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలో 17, 18, 19 వార్డుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరై దేవరాజు మాట్లాడారు. సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీనీ బూత్ స్థాయి నుండే బలోపేతం చేస్తే సిరిసిల్ల నియోజకవర్గంలో పార్టీ ఇంకా బలపడుతుందన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేట్టుగా పనిచేయాలని సూచించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలనే నినాదంతో ముందుకెళ్లాలని సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలకు కేటీఆర్ 350 కోట్లు పద్మశాలీలకు బకాయి పెట్టిపోతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 350 కోట్లు బకాయిలు చెల్లించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బొద్దుల శ్రీనివాస్,లింగంపల్లి గంగరాజు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి  చందు, కాంగ్రెస్ నాయకులు సాయి ,భూమేష్ ,రమేష్ ,మార్గం లక్ష్మణ్ ,రాపల్లి కళ్యాణ్ ,కోడెం నాగభూషణం, నరసయ్య ,గంగాధర్, వార్డు అధ్యక్షులు  పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పీటీసి

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడ్ గ్రామానికి చెందిన మృతుల కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్ మోహన్ రావు ఆదివారం పరామర్శించారు.ఓడేడ్ గ్రామంలోని ఎస్టీ కాలనీకి చెందిన పోలం మల్లక్క ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా,మృతిరాలి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబాన్ని ఓదార్చి,మృతురాలి భర్త పోలం పోషాలుకు,కుమారుడు ప్రదీప్ కి రూ. 2000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అదేవిధంగా,ఇటీవలే అనారోగ్యంతో మరణించిన అదే గ్రామానికి చెందిన శీలం అశోక్ కుటుంబాన్ని కూడా నాగినేని జగన్ మోహన్ రావు పరామర్శించారు.అశోక్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ,పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జగన్ మోహన్ రావుతో పాటు సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొల్లోని బుచ్చం రావు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్,మాజీ ఎంపీటీసీ శీలం తిరుపతి,కేవీ చారి,రెండో వార్డు సభ్యులు కోలిపాక లక్ష్మీ చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్కినేని కరుణాకర్ రావు,దేవునూరి సదానందం తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## నాగినేని విస్తృత పర్యటన



**ప్రజాపక్షం/ముత్తారం** :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగినేని జగన్ మోహన్ రావు ఆదివారం విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి ప్రజల,కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముత్తారం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశా రు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం : ముత్తారం మండలంలోని ఓడేడ్ గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన పలువురి కుటుంబాలను నాగినేని జగన్మోహన్ రావు పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. **గిరిజనుల యోగక్షేమాల విచారణ** : అనంతరం ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శాత్రజ్ పల్లి గ్రామంలో పర్యటించి, అక్కడి గిరిజనుల యోగక్షేమాలను,వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి,వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం జగన్మోహన్ రావు మాట్లాడుతూ.. ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో నిరంతరం పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీలోని ప్రతి ఒక్క కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని,ఎవరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు.ఈ పర్యటనలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముఖ్య కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ ఫోటోలో వ్యక్తి కనబడలేదు



**ప్రజాపక్షం/గొల్లపల్లి** : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలానికి చెందిన ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి పేరు బుర్ర శ్రీధర్ (27) అనే వ్యక్తి ,ఈనెల 25 శనివారం ఉదయం 7 గంటల నుండి కనబడటం లేదు.ఇతని ఎత్తు సుమారు 5.5 అడుగులు చామన చాయ కలిగి ఉంటాడు.ఇంటి నుండి వెళ్లిన సమయంలో బ్లాక్ కలర్ టీ షర్ట్ జీన్స్ పాయింట్ ధరించి ఉన్నాడని పొద్దున వెళ్లిపోయిన వ్యక్తి మళ్లీ ఇంటికి తిరిగి రాలేదని ఇతని తల్లి బుర్ర భాగ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

## వాసుదేవ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**ప్రజాపక్షం /కరీంనగర్ టౌన్ :** కరీంనగర్ లోని వాసుదేవ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం కట్టరాంపూర్, గౌతమీనగర్, అయోధ్య నగర్, బాబానగర్ వాసుదేవకాలనీ ప్రాంతాల ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 100 మందికి ఈసీజీ పరీక్షలు, షుగర్ పరీక్షలు నిర్వహించగా పరీక్షల్లో ముగ్గురు రోగుల్లో గుండె సంబంధిత సమస్యలు గుర్తించగా 19 మందికి కొత్తగా మధుమేహం, 23 మందికి అధిక రక్తపోటు ఉన్నట్లు నిర్ధారించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రతి లబ్ధిదారునికి ఒక జూట్ బ్యాగ్, ఒక కిచెన్ కిట్ అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని డిప్యూటీ మేయర్ సునీల్ రావు ప్రారంభించగా స్థానిక కార్పోరేటర్ చొప్పరి జయశ్రీ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల చిన్న వయస్సులోనే మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ వంటి సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఈ శిబిరంలో డా.బివిస్ రాజు, డా.ఉదయ్, డా.సాయిమేఘన, డా.సాయి ప్రీతమ్, ప్రసాద్, హాస్పిటల్ సిబ్బంది అసోసియేషన్ ఆఫ్ లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా 137ఎ ప్రతినిధులు జిల్లా గవర్నర్ కొంజర్ల మహేశ్, ఇంజి కోలా అన్నారెడ్డి, పులాల శ్యామ్, అల్లాడి ఆనంద్ కుమార్ శర్మ పాల్గొన్నారు.

## అఒపా మెరిట్ అవార్డులు-2026 అందజేత



**ప్రజాపక్షం/జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలో ఆర్యవైశ్య అవోపా జమ్మికుంట ఆధ్వర్యంలో అవోపా మెరిట్ అవార్డులు2026 కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం సభ్యులు, పెద్దలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ ఇతర పోటీ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులను అవోపా సంఘం గుర్తించి మెమెంటోలు, ప్రశంసా పత్రాలతో సత్కరించింది. వేదికపై సంఘ ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొని అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా అవోపా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అవోపా అధ్యక్షులు అకినపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తల్లిదండ్రులకు, ఉన్న ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లిపెద్ది శంకర్, వెంకటేశం, రమేష్, సామ నారాయణ, పివి రామకృష్ణ, సుధాకర్, ప్రశాంత్ కుమార్, శరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి నగేష్, రాంబాబు, రమేష్, సంఘం సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఆర్‌సిని వెంటనే అమలు చేయకపోతే తీవ్ర ఉద్యమం



**ప్రజాపక్షం / కరీంనగర్ :** రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా గత 3 సంవత్సరాలుగా పీఆర్సీ పెండింగ్‌లో ఉందని ప్రభుత్వం వెంటనే అమలు చేయకపోతే తీవ్ర ఉద్యమం తప్పదని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.రాజిరెడ్డి అన్నారు. ఆదివారం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా శాఖ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజిరెడ్డి మాట్లాడుతూ పిఆర్సీతో పాటు 6 డిఎలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని దీంతో ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతోందని వెంటనే పీఆర్సీ రిపోర్టును తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ ఆరోగ్య భీమా పథకం కోసం మే నెల నుంచి ప్రీమియం మినహాయింపులు ప్రారంభించారని కానీ ఇప్పటికీ ప్రభుత్వం ఏలాంటి విధివిధానాలు రూపొందించలేదని విమర్శించారు. వెంటనే ఉద్యోగులకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించేలా విధివిధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్‌మోహన్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న జీవో 25ను సవరించాలని తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా పూర్వప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి మాట్లాడుతూ టెట్ పరీక్ష కేవలం ఉపాధ్యాయ అర్హత పరీక్ష మాత్రమేనని కాబట్టి అర్హత మార్కులను తగ్గించి ఎస్సీ, ఎస్టీ, బీసీలతోపాటు ఓసీలందరికి ఒకేరీతిలో అర్హత మార్కులు నిర్ణయించాలని అలాగే సంబంధిత సబ్జెక్ట్ లోనే పరీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు టి.తిరుపతి, ఎ.శ్రీనివాస్, ఆర్.శంకరయ్య, బి.రమేష్, ఎం.సత్యనారాయణ రెడ్డి, బి.శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణ పరిధిలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను తెలుసుకొని కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెబుతూ తన ప్రగాఢ సానుభూతి తెలిపి మృతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కార్మికుని కుటుంబానికి బియ్యం అందజేత



**ప్రజాపక్షం/రామడుగు :** మండలంలోని కొరుటపల్లి గ్రామానికి చెందిన నెల్లి తిరుపతి ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల మల్లేశం ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి తనవంతు సహాయంగా 25 కిలోల బియ్యం అందజేశారు. అనంతరం ఆకుల మల్లేశం మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న కార్మిక కుటుంబాలకు అండగా నిలవడం సంఘంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం షానగర్ అధ్యక్షులు కల్లేపల్లి లచ్చయ్య, మాజీ అధ్యక్షులు కొత్త రాజేంద, గ్రామ అధ్యక్షులు నెల్లి కొమురయ్య, గోపాల్‌రావుపేట ఉపాధ్యక్షులు నెరువట్ల రాజనర్సయ్య, సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి డా.బంగారు స్వామి విరాళం

**ప్రజాపక్షం/రామడుగు :** ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవం శ్రీ పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి స్థానిక గ్రామ సర్పంచ్ మోయిస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి అభ్యర్థనమేరకు కరీంనగర్ రెనే ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ బంగారు స్వామి రూ.2 లక్షల విరాళాన్ని సంఘం పెద్దలకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం పెద్ద మనుషులు సర్పంచ్ మోయిస్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ భవిష్యత్‌లో గుడి నిర్మాణానికి తనవంతుగా మరింత సహాయ సహకారాలు అందేలా చొరవ తీసుకుంటానని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ: సర్పంచ్

**ప్రజాపక్షం/ముత్తారం :** సీతంపల్లి గ్రామంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదానందం తెలిపారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని సీతంపల్లి గ్రామంలో ఆదివారం గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ఆమె ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామంలోని పలు వీధుల్లో విపరీతంగా పెరిగిపోయిన పిచ్చి మొక్కలను,ముళ్ల పొదలను పంచాయతీ సిబ్బందితో కలిసి తొలగించారు.ముఖ్యంగా శిథిలావస్థకు చేరిన ఇండ్ల వద్ద,కుళాయిల (నల్ల) వద్ద పెరిగిన పిచ్చి మొక్కలతో పాటు గ్రామంలో విపరీతంగా పెరిగిపోయిన ముళ్ళ పొదలను పూర్తిగా తొలగించి శుభ్రం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదానందం మాట్లాడుతూ గ్రామస్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని, ఇంటి పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ లేక ప్రజల ఇబ్బందులు

ప్రజాపక్షం/ముత్తారం : ముత్తారం మండల కేంద్రం లోని ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముత్తారం మాజీ ఎంపీపీ,లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమౌళి ఆరో పించారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ అమరేందర్ రావు గత 20 రోజుల క్రితం సెలవుపై వెళ్లారని తెలి పారు.ఆయన స్థానంలో ఇప్పటివరకు ప్రత్యామ్నా యంగా మరో వైద్యుడిని నియమించకపోవడం శోచనీ యమన్నారు.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గ్రామాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడి తీవ్రంగా బాధపడుతున్నా రని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ అందు బాటులో లేకపోవడంతో పేద ప్రజలు ప్రైవేట్ ఆస్ప త్రులను ఆశ్రయించి ఆర్థి కంగా నష్టపోతున్నారని



పేర్కొన్నారు. ఉన్నతాధికా రులు వెంటనే స్పందించి ముత్తారం ప్రభుత్వ ఆస్ప త్రికి వైద్యుడిని నియమించా లని, అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో విషాదం నెల కొంది.గ్రామానికి చెందిన శీలం అశోక్ (45) అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈ మేరకు స్నేహితులు ఆదివారం ఆయన నివాసా నికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరా మర్శించారు.అశోక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రత్న రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్, కరోబార్ ప్రభాకర్, పి.డి.యస్.యు జిల్లా అధ్య క్షుడు రత్న రమేష్, శ్రీశైలం,రాజేష్ తోపాటు తది తరులు పాల్గొన్నారు.

## వేడుకలకు హాజరైన ప్రముఖులు

ప్రజాపక్షం/మల్లాపూర్ : మల్లాపూర్ మాజీ వ్యవ సాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముద్దం శరత్ గౌడ్ కూతురి పుట్టు చీరల వేడుకలకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డిలు హాజరయ్యారు. మండల కేంద్రంలోని కెఎంఆర్ గార్డెన్లో జరిగిన వేడుకలలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదిం చారు. వీరి వెంట మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాముకాటుతో వ్యక్తి మృతి

ప్రజాపక్షం/మల్లాపూర్: మండలంలోని రత్నా పూర్ గ్రామానికి చెందిన యానం పెద్ద మల్లయ్య (62) సంవత్సరాల వ్యక్తి మొక్కజొన్న తోటలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు పాము కాటు గురై మరణించాడని ఎస్సై అనిల్ ఆదివారంతెలిపారు. పాముకాటుకు గురైన మల్లయ్య ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులకు తెలపడంతో చికిత్స నిమిత్తం మెట్పల్లి పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించా లని చికిత్స పొందుతూ మరణించాడని మృతుని కొడుకు మనీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన పోలం మల్లక్క అనే గిరిజన మహిళ ఇటీవల అనారో గ్యంతో మృతి చెందారు. కాగా, ఆమె దినకర్మ కార్యక్రమానికి స్థానిక వార్డు సభ్యురాలు కోలిపాక లక్ష్మి చంద్రయ్య మానవత్వంతో స్పందిం చారు.బాధిత బీద కుటుంబానికి అండగా నిలుస్తూ 50 కేజీల బియ్యాన్ని ఆదివారం మృతు రాలి భర్త పోలం పోశాలు, కుమారుడు ప్రవీణ్ లకు అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యు రాలు మాట్లాడుతూ పేద కుటుంబాలకు తమ వంతు సాయం అందించడం బాధ్యతగా భావిస్తు న్నామని, మల్లక్క కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు విడుదల చేయాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడు దల చేయాలని బి జె వై ఎం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రాగుల రాజి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఆదివారం బిజెపి జిల్లాపార్టీ కార్యాలయంలో బిజె వై ఎమ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయి – బీజేపీ లడాయి కార్యక్రమ గోడప్రతి ప్రత్యేక మిస్డ్ కాల్ నంబర్‌ను రాజి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆడుకుంటున్న విధా నాన్ని నిరసిస్తూ, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాబోయే రోజుల్లో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలను దిగ్వి జయం చేయాలని బీజేవైఎం కార్యకర్తలకు పిలుపుని చ్చారు. విద్యార్థులు, యువత తమ సమస్యలపై గళమెత్త డానికి మిస్డ్ కాల్ నంబర్ ద్వారా ఈ ఉద్యమంలో భాగ స్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజె వై ఎం నాయకులు జింక అనిల్, రాజ్ కుమార్, పెద్దూరి పరశురాం గౌడ్, కోడం శివప్రసాద్, చిందం నరేష్, జితేందర్ రెడ్డి, మల్లెడపాట భాస్కర్, కోల ఆంజనే యులు, ఏరా అరవింద్, యశ్వంత్, జనార్ధన్ తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా దిష్టికుంభ కార్యక్రమం

ప్రజాపక్షం/వేములవాడ టౌన్: వేములవాడ పట్టణంలోని మహా లక్ష్మి అమ్మవారికి ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహా దిష్టి కుంభ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ వేడు కకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ



లక్ష్మీ నరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, సీనియర్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, పట్టణ మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, నాయకులు కొండ నర్సయ్య, అంజద్ పాషా, జంగిటి సంజీవ్, పోతు అనిల్ కుమార్, మంత సందీప్, పబ్బ మహేష్, గజ్జల రమేష్, ప్రేమ్ చారి, రాకేష్, సాయి పటేల్, మణికంఠ, గుడిసె దేవరాజు, బొల్లం దేవరాజు, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు, ఆర్యవైశ్య నాయకులు మాడిశెట్టి కృపాల్, చేపూరి రవీందర్, పైడి శ్రీనివాస్, చీకోటి శ్రీహరి, నాగరాజు, కొమ్ము నటరాజ్, కటకం శ్రీనివాస్, తాటి కొండ రాంబాబు, డాక్టర్ వెంకటేశం, కొంత అనిల్, కరీంనగర్ ఆర్యవైశ్య పట్టణం సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేం దర్, తదితరులు పాల్గొన్నారు.

## బీరుపూర్ అభివృద్ధిలో సర్పంచ్ హరిష్



ప్రజాపక్షం/బీరుపూర్: జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రము లోని 7వ వార్డులో గత కొన్ని రోజు లుగా తీవ్రమైన లోవోల్టేజ్ మరియు తరచుగా విద్యుత్ అంతరాయం కలగడం వల్ల వార్డ్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను మన సర్పంచ్ ఎలమట్ల హరీష్ తక్షణమే గుర్తించారు.ప్రజల కష్టాలను ఆలస్యం చేయకుండా స్పందించిన సర్పంచ్ హరీష్ ,వెంటనే విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ మరియు లైన్‌మెన్ సతీష్ తో ప్రత్యేకంగా మాట్లాడి,గ్రామంలోని విద్యుత్ సమస్య తీవ్రతను వారికి వివరిస్తూ, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు అయ్యేలా చొరవ తీసుకున్నారు. సర్పంచ్ సమర్థవంతమైన నాయకత్వం,విద్యుత్ అధికా రుల వేగవంతమైన స్పందనతో ఆదివారం నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి. ప్రజల సమస్య తెలిసిన వెంటనే రంగంలోకి దిగి, అధికారులతో మాట్లాడి వేగంగా సమస్య పరిష్కరించిన సర్పంచ్ ఎలమట్ల హరీష్ , ప్రజా సమస్యల పట్ల బాధ్యతగా వ్యవహరించి త్వరిత గతిని స్పందించిన ఏఈ శ్రీనివాస్ మరియు లైన్ మెన్ సతీష్ 7వ వార్డు ప్రజలు,గ్రామస్తులు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేసి న్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కె డిసిసి మెంబర్ ముప్పాళ్ళ రాంచం దర్ రావు,ఉపసర్పంచ్ జితేందర్, వార్డ్ మెంబర్ మంద సుభ,గ్రామ మరియు విద్యుత్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

ప్రజాపక్షం/బీరుపూర్ : జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో ఆదివారం రోజున గంగారం హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎనగందుల నరేష్ స్కిన్ స్పెషలిస్ట్ చర్మవ్యా ధుల డాక్టర్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఉచిత సేవలు చేయడం మా గ్రామంలో చాలా హర్షించ దగ్గ విషయమని అన్నారు.అలాగే ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200 మంది కి ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ శీలం లింగన్న,వార్డు సభ్యులు మ్యాడ శ్రీనివాస్,బండారి తిరుపతి,శనిగా రపు రవీందర్,బొమ్మిడి వెంకటేష్,మామిడిపల్లి లింగన్న, సిలివేరు రమేష్,బేర మహేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆదర్శ పట్టణంగా ధర్మపురి

ప్రజాపక్షం/ధర్మపురి : రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో ధర్మపురి పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఆదివారం నూతన డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ పట్టణ సమగ్ర అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డుల్లో పనులు కొన సాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వస తులు కల్పించడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్య క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, కౌన్సిలర్లు వీరవేణి నాగలక్ష్మి , చీపిరిశెట్టి రాజేష్, సంగి ఆనంద్, ఒజ్జల లక్ష్మణ్, వాంకుడోత్ విజయ్ బాబు, రాజేష్, అప్పం తిరుపతి, కొమురయ్య, రాజేష్, రాజమల్లయ్య పాల్గొన్నారు.

## అంబేద్కర్ నామస్మరణం ప్రజల్లో చైతన్యం నింపుతోంది

ప్రజాపక్షం/గొల్లపల్లి: జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, సాతెల్ల లక్ష్మణ్, వేల్పుల రాజేష్ ఆధ్వర్యంలో ,ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీసీ జిల్లా కార్యదర్శులు చిర్ర దిలీప్,తడ గొండ విజయ్ లు పాల్గొని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాడాలని తెలిపారు.సమానత్వం స్వేచ్ఛ సామాజిక న్యాయం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.యువత అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేసి సమాజాభివృద్ధికి ఉప యోగించుకోవాలని సూచించారు.అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటేందుకు ప్రతి ఆదివారం క్రమం తప్ప కుండా నిర్వహిస్తున్న అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం ద్వారా రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వం, బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడం అభినందనీయ మని పేర్కొన్నారు.ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసా గిస్తూ సమాజంలో అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చెవులమద్ది చుక్కయ్య, తాండ్ర రాజయ్య,చిపెల్లి పోశయ్య, గొల్లపల్లి వెంకటి, తుడుం నర్సయ్య చెవులమద్ది గంగాధర్, చెవులమద్ది మల్లేష్, తూర్పాటి అంజి, బోనగిరి వెంకటేష్, చెవులమద్ది హరీష్, మద్దూరి నవీన్, జెరిపోతుల వంశీ, నవీన్, జెరిపోతుల ఆమోస్, చెవులమద్ది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు అదృశ్యం... కేసు నమోదు



ప్రజాపక్షం/గొల్లపల్లి : ఓ వృద్ధురాలు అదృశ్యమైన సంఘటన గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రంగధాముని పల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం (హ్యాబిటేషన్) కోన్స పల్లి గ్రామానికి చెందిన తమ్మల లచ్చవ్వ (75) అదృశ్యమైనట్లు ఆమె కుమారుడు తమ్మల మల్లేశం పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

### విషజ్వరాల నివారణకు పారిశుద్ధ్యమే ప్రధాన ఆయుధం, జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు శనివారం విష జ్వరంతో మరణించగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పరామర్శించి ధైర్యం చెప్పారు.దావ వసంత మాట్లాడుతూ వర్షాకాలంలో విషజ్వరాలు,డెంగ్యూ,మలేరియా,చికున్‌గున్యా ంటివి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడాలి ఆమె అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం,గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా పారిశుధ్య పనులు చేపట్టడం, దోమల నివారణ కోసం ఫాగింగ్, యాంటీ లార్వల్ స్ప్రేయింగ్ నిర్వహించడం, కాలువలను శుభ్రపరచడం, చెత్తను సకాలంలో తొలగించడం వంటి చర్యలు నిరంతరం అమలు చేయబడ్డాయని దావా వసంత అన్నారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వంలో పారిశుద్ధ్యం గురించి పూర్తిగా నిరక్ష్యం చేస్తుందని ఆమె అన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి పారిశుధ్య పనులు చేపట్టి సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాలు, పట్టణాలలో అవగాహన కార్యక్రమాలతో పాటు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సూచించారు.పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,నాయకులు గంగారెడ్డి, మహేష్, లింగన్న,బాలు,శ్రీను,రాము,పవన్,ఉన్నారు.

# దళితులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించింది

### ఆగస్టు 21న హైదరాబాదులో దళితుల హక్కులపై సమావేశం

### ఎంహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మైసా ఉపేందర్



**ప్రజాపక్షం /జగిత్యాల :** ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎంహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైసా ఉపేందర్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ ప్రెస్‌క్లబ్‌లో మాదిగ రిజర్వేషన్ హక్కుల పోరాట సమితి (ఎంహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.జగిత్యాల జిల్లా ఎంహెచ్‌పీఎస్ అధ్యక్షుడిగా బొమ్మన తిరుపతిని నియమిస్తున్నట్లు రాష్ట్ర నాయకులు ప్రకటించారు.ఈ సందర్భంగా ఎంహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు దళితులకు రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించిందని విమర్శించారు.అలాగే నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అందిస్తామని ప్రకటించినా, ఇప్పటివరకు అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆగస్టు 21న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించి,దళితుల హక్కులు, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల అమలుపై కార్యాచరణ ప్రకటిస్తామని వారు తెలిపారు.ఎస్‌సీ వర్గీకరణ అమలైన నేపథ్యంలో వెంటనే ఎస్‌సీ కార్పొరేషన్‌లను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. మాదిగలకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన చైర్మన్, మాలలకు మాల సామాజిక వర్గానికి చెందిన చైర్మన్‌ను నియమించాలని, అలాగే ఉపకులాలకు ప్రత్యేక ఉపకుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసి సముచిత ప్రాధాన్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురయ్యే దళిత జర్నలిస్టులకు రూ.12 లక్షల ప్రమాద బీమా లేదా ఎక్స్‌గ్రేషియా అందించే ప్రత్యేక సంక్షేమ పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేసి, దళితుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని మాదిగ రిజర్వేషన్ హక్కుల పోరాట సమితి నాయకులు హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎంపిహెచ్‌ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకె ప్రభాకర్,దొనకొండ శ్రీనివాస్, పిట్ల వెంకన్న,గుజ్జెరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే ఫైన్లు తప్పవు :ఎస్ఐ ప్రదీప్

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం లోని ఎస్సై ప్రదీప్ వాహనాల తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించాలని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని నెంబర్ ప్లేట్ లెని వాహనాలకు ఫైన్ లు వేయడం జరిగిందని అలాగే త్రిబుల్ రైడింగ్ చేయరాదని మద్యం తాగి వాహనాలు నడపకూడదు ఆని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని లేకుంటే ఫైన్ లు తప్పని తెలిపారు.తనిఖీల్లో భాగంగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ధ్యానము, శాకాహారమే ఆరోగ్యానికి శ్రీరామరక్ష

### మాంసాహారం మానండి శాకాహారాన్ని ఆచరించండి



**ప్రజాపక్షం/రాయికల్ :** మాంసాహారం మానేయండి.. శాకాహారం భుజించండి అనే సందేశంతో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ రాయికల్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో భారీ శాకాహార అవగాహన ర్యాలీ నిర్వహించారు. దాదాపు 100 మందికి పైగా సభ్యులు గాంధీ చౌక్ నుంచి అంగడి బజార్ వరకు ప్రధాన రహదారుల గుండా క్రమశిక్షణతో ర్యాలీ నిర్వహిస్తూ శాకాహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, మూగజీవాలను హింసించవద్దని నినాదాలు చేశారు.ప్రజలు మాంసాహారం మానేసి శాకాహారాన్ని అలవర్చుకోవాలని, మనుషులతో సమానంగా మూగజీవాలకు కూడా ఈ భూమిపై జీవించే హక్కు ఉందని పేర్కొన్నారు.ర్యాలీ సందర్భంగా ఓ సామాజిక వర్గం నిర్వహిస్తున్న బోనాల కార్యక్రమం వద్దకు చేరుకున్నప్పుడు నినాదాలు నిలిపివేసి, క్రమశిక్షణతో ముందుకు సాగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రాణిని సంరక్షించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి మనిషి బాధ్యత అని అన్నారు. శాకాహారం సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుందని, ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, జ్ఞాపకశక్తి, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఎం. సత్యనారాయణ,కన్వీనర్ లక్ష్మి రెడ్డి,రమేష్ బాబు,లత,మమత,భూపతి రాజు,సునీత,లక్కీ, తిరుపతి,లక్ష్మ ణ్,గుడికోట ఆలయ చైర్మన్ మచ్చ శ్రీధర్, గంప ఆనందం, చౌడారపు లక్ష్మీ నారాయణ,పిప్పరి జగన్ పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య పరిస్థితులపై ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి

### మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** పోరండ్ల గ్రామంలో విషజ్వరాలతో మరణించిన చిన్నారుల సోదరులు జగిత్యాల పట్టణంలోని మాత శిశు కేంద్రంలో చికిత్స పొందుతున్న వారిని వారి కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు.అనంతరం పోరండ్ల గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. డాక్టర్స్ నీటి శాంపిల్స్ ల్యాబ్ కి పంపించాం దాదాపు 20 మంది చిన్నారులు గ్రామంలో విషజ్వరాలతో బాధపడుతున్నారు అని సంబంధిత అధికారులు తెలిపారన్నారు. మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు బాగా లేవు అని అన్నారు. చిన్నారులను ఆరోగ్య పరిస్థితులపై జాగ్రత్తలు తీసుకోవాలి ఆయన అన్నారు. శానిటేషన్ ప్రధానం అని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పిల్లలకు ప్రత్యేక వైద్యం అందించాలి వారి ఆరోగ్యంపై తగు చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. స్కూల్ లో మిగిత పిల్లలకు అందరికి కూడా వైద్య పరీక్షలు చేయించాలని జీవన్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం మరణించిన చిన్నారుల కుటుంబ సభ్యులకు 10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు,బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గంగారెడ్డి, రాదకిషన్, సతీష్, రాము,విష్ణు,శేఖర్ వివిధ హోదాలో ఉన్న నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌సి బకాయిలు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**ప్రజా పక్షం/బైంసా :** ప్రభుత్వం తమకు రావాల్సిన అలవెన్సులు రాకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని తమకు పి. ఆర్. సి. బకాయిలు ఇప్పించేలా వర్షాకాలపు సమావేశాల్లో శాసన సభలో మాట్లాడాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కు రిటైర్డ్ ఆర్. టి. సి. ఉద్యోగులు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కు వినతి పత్రాన్ని అందించారు.ఆదివారం భైంసా లోని ఎమ్మెల్యే నివాసం లో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించిన సందర్భంగా వారు మాట్లాడారు.అదే విధంగా రిటైర్డ్ ఉద్యోగి దంపతులకు లగ్జరీ బస్సు లో ఉచిత ప్రయాణం కల్పించాలని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడుతూ రైటర్డ్ ఉద్యోగుల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళనున్నట్లు చెప్పారు.శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి బిజెపి పక్షాన శాసనసభలో మాట్లాడతామని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగుల సమస్యలను నెరవేర్చాలని అయన డిమాండ్ చేశారు.ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద మొత్తం లో ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి సందర్భంగా కద్గమ్‌లో ప్రత్యేక పూజలు



**ప్రజా పక్షం/బైంసా :** బైంసా మండలంలోని కద్గమ్ గ్రామంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ విట్టల రుక్మిణి భాయి ఆలయంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ముధోల్ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని,రైతులకు సకాలంలో వర్షాలు కురిసి అన్ని విధాలా శుభసమృద్ధి చేకూరాలని ప్రార్థించారు.అనంతరం ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి ఆలయ విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మండల నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుభవానికే కాంగ్రెస్ మండల పగ్గాలు

## డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ



ప్రజాపక్షం / జైనూర్ : జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా మాజీ వైస్ ఎంపీపీ షేక్ రషీద్ నియమితులయ్యారు. ఆదివారం జైనూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, కార్యకర్తలను సమన్వయం చేయడంలో షేక్ రషీద్‌కు ఉన్న విశేష అనుభవాన్ని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క తెలిపారు. షేక్ రషీద్‌కు పార్టీ పట్ల అంకితభావం, ప్రజాసేవలో అనుభవం, కార్యకర్తలను కలుపుకుని ముందుకు నడిపించే నాయకత్వ లక్షణాలు ఉన్నాయని ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్ఠం చేయడం, ప్రజల తరపున పోరాడటం వంటి బాధ్యతలను ఆయన సమర్థవంతంగా నిర్వహిస్తారనే నమ్మకం ఉందని చెప్పారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన షేక్ రషీద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, జిల్లా అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్తతో కలిసి పనిచేస్తూ, కాంగ్రెస్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ముఖీద్, మాజీ వైస్ ఎంపిపి చిర్లే లక్ష్మణ్, మండల సీనియర్ నాయకుడు మెస్రం అంబాజీ, మాజీ కో ఆప్షన్ ఫిరోజ్ ఖాన్, జిల్లా కమిటీ సభ్యులు సుద్దాల శ్రీనివాస్, పెందూర్ ప్రకాష్, సర్పంచులు అయ్యు బాయి భుజంగ్ రావ్, రాజేందర్, పెందూర్ లచ్చు, రాందాస్, మండల నాయకులు గంగారాం, భుజంగ్ రావ్, గోపిచంద్, షేక్ రహీం, షేక్ అబ్బు, సయ్యద్ వసీం, అంజద్ ఖాన్, షకీర్ ముబారక్ పాల్గొన్నారు.

## బైక్ కవర్‌లో పెట్టిన రూ.20 వేల నగదు చోరీ

ప్రజాపక్షం/బాల్కొండ : మండలంలోని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన చిందేకర్ గంగాధర్ యూనియన్ బ్యాంకు నుంచి డ్రా చేసిన రూ.20 వేల నగదు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం ఈనెల 20 న మధ్యాహ్నం 1 గంటల సమయంలో బ్యాంకు నుంచి రూ.20 వేలు డ్రా చేసిన గంగాధర్ ఆ నగదును తన బైక్ కవర్‌లో పెట్టుకున్నారు. అనంతరం నవీన్ మెడికల్‌లో మందులు కొనుగోలు చేసేందుకు బైక్‌ను నిలిపివెళ్లి తిరిగి వచ్చేలోపు బైక్ కవర్‌లో ఉంచిన నగదు కనిపించకుండా పోయింది. దీంతో బాధితుడు బాల్కొండ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఏఆర్పీ క్యాంప్‌లో వైభవంగా గ్రామదేవతల బోనాలు

ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండల పరిధిలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో గ్రామ దేవతల బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక ఉత్సాహాల మధ్య ముగిశాయి. మున్నూరు కాపు, ముదిరాజ్, ఎస్సీ వర్గాల ప్రజలతో పాటు గ్రామస్తులందరూ కలిసి అత్యంత నియమనిష్ఠలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. పండుగ పురస్కరించుకొని గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనమెత్తి ఊరేగింపుగా బయలుదేరారు. డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాల నడుమ గ్రామదేవతల ఆలయాల వద్దకు చేరుకొని నైవేద్యాలు అర్పించారు. అనంతరం గ్రామ పొలిమేర్లలో ఉన్న దేవతలకు బోనాలు సమర్పించి, ఊరిని సకల అరిష్టాల నుంచి కాపాడి సుభిక్షంగా ఉంచాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద పులి శ్రీనివాస్ రావు, సర్పంచ్ పురమల్ల వినోద్ కుమార్, అధ్యక్షులు పురమల్ల రాంగోపాల్, బీదరి రాజేశ్వర్, తోట శేఖర్, మామిడి నాంపల్లి, వరి రాజయ్య, కోసిని మల్లయ్యలతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.



## 100 సిసి బైక్‌పై భారత్ యాత్ర చేసిన మందమర్రి యువకుడు



ప్రజాపక్షం / మందమర్రి : పెద్ద బైక్‌లు, భారీ ఖర్చు లేకుండానే మందమర్రికి చెందిన ఐతరవేణి హరీష్ తన 100 సిసి హెచ్‌ఎఫ్ డీలక్స్ ద్విచక్ర వాహనంపై భారతదేశమంతా చుట్టివచ్చి అరుదైన ఘనత సాధించాడు. శాంతి ఖని గనిలో పంప్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న హరీష్ 100 రోజుల పాటు ఒంటరిగా దేశ యాత్ర చేపట్టాడు. ఈ సాహసయాత్రలో 25,416 కిలోమీటర్లు ప్రయాణించి 28 రాష్ట్రాలను సందర్శించాడు. ప్రయాణంలో 12 జ్యోతిర్లింగాలు, 4 ధామాలు, 16 శక్తిపీఠాలను దర్శించుకున్నాడు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో ఉన్న ఉమ్లింగ్ లా పాస్‌ను 100 సిసి బైక్‌పై అధిరోహించడంతో పాటు ఆసియాలోనే అత్యంత ఎత్తులో ఉన్న వంతెన, ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో ఉన్న పోస్టాఫీస్‌లను సందర్శించాడు. 100 రోజుల ప్రయాణంలో 80 రోజులు దేవాలయాలు, పెట్రోల్ బంకుల వద్ద టెంట్ వేసుకుని బస చేయగా, మిగిలిన రోజులు చిన్న గదులు, డార్మిటరీల్లో విశ్రాంతి తీసుకున్నాడు. ప్రయాణంలో నరేంద్ర మోదీ స్థానంలో యోగి ఆదిత్యనాథ్ ప్రధానమంత్రి కావాలనే అభిలాషను ప్రజలకు తెలియజేస్తూ సాగాడు. దృఢ సంకల్పంతో అరుదైన రికార్డు సాధించి హరీష్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచాడని పలువురు అభినందించారు. ఈ యాత్రకు తల్లిదండ్రులు ఐతరవేణి రాజయ్య, నర్సమ్మ ఆశీస్సులు అందించారు.

## బూత్ కమిటీ నియామకాల్లో ఎస్‌సిలకు అన్యాయం

ప్రజాపక్షం / వాంకిడి : వాంకిడి మండలంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ నంబర్ 293లో బూత్ స్థాయి పదవి నియామకంలో ఎస్‌సి సామాజిక వర్గానికి అవకాశం కల్పించకుండా బిసి వర్గానికి చెందిన వ్యక్తిని నియమించడం అన్యాయమని కాంగ్రెస్ నాయకుడు దుర్గం ఏకానంద్ ఆరోపించారు. వాంకిడిలో ఆయన మాట్లాడారు. పార్టీ కోసం పదేళ్లుగా నిరంతరం కష్టపడి పనిచేస్తున్న ఎస్‌సి కార్యకర్తలను పక్కన పెట్టడం వల్ల వారిలో తీవ్ర అసంతృప్తి నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ, మండల స్థాయిల్లో పార్టీ బలోపేతానికి, ఎన్నికల విజయం కోసం శ్రమించిన సేవలకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు. బూత్ కమిటీల నియామకాలు కొందరి సిఫార్సుల ఆధారంగా కాకుండా నిజాయితీగా పనిచేసిన కార్యకర్తల సేవలను పరిగణనలోకి తీసుకొని జరగాలని అభిప్రాయపడ్డారు. సామాజిక సమతుల్యతను పాటిస్తూ అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పించాల్సిన బాధ్యత పార్టీ నాయకత్వంపై ఉందన్నారు. బూత్ నంబర్ 293 నియామకాన్ని వెంటనే పునఃసమీక్షించి, ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన అర్హుడైన కార్యకర్తకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఆయన కోరారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్ష నియామకాన్ని పునరాలోచించాలి

ప్రజాపక్షం / కెరమెరి : కెరమెరి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి నియామకాన్ని పునరాలోచించాలని మాజీ జడ్‌పిటిసి ఆత్రం లక్ష్మణ్ రావు డిమాండ్ చేశారు. కెరమెరి పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ మూలాలు ఉన్న వ్యక్తిని కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించడం పట్ల కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. గతంలో బిఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తికి పదవి ఇవ్వడం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. పార్టీ అధిష్ఠానం వెంటనే జోక్యం చేసుకుని ఈ నియామకాన్ని పునఃసమీక్షించాలని కోరారు. రజాక్, కుమ్రం భీమ్, నానేశ్వర్, ఆనందరావు, మారుతి, శ్రీనివాస్, సీతారాం, రాందాస్, తిరుపతి, నాగేష్, బాబు నాయక్, జలపతి రావు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో ఆషాఢ బోనాలు



ప్రజాపక్షం / మందమర్రి : మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని టి నగర్ కాలనీలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం వీధి మైసమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. 1986 నుంచి ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో అమ్మవారికి బోనాల సమర్పణ ఆనవాయితీగా వస్తోందని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మర్రి వెంకటేశ్వర్లు, బీరం రవి, రమేష్, ప్రసాద్, శ్రీనివాస్, వీరారెడ్డి, స్వరూప, సుజాత, సారిక, కృష్ణవేణి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని ప్రసంగం స్ఫూర్తిదాయకం

### బిజెపి నాయకుడు కొత్తపల్లి శ్రీనివాస్

ప్రజాపక్షం / కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణ బిజెపి కార్యాలయంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ కొత్తపల్లి అనిత మాట్లాడారు. దేశాభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, సామాజిక బాధ్యతలపై ప్రధాని ఇచ్చిన సందేశం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చేరాల శ్రీనివాస్, దెబటి శ్రీనివాస్, రాజేందర్ జెంజోడ్, మల్లేష్, భాస్కర్, శంకర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ సిఐపై బదిలీ వేటు

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ టౌన్ సిఐ బాలాజీ వరప్రసాద్‌పై బదిలీ వేటు పడింది. ఆయనను మల్టీ జోన్1 హైదరాబాద్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని ఐజీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల సిఐపై పలు ఆరోపణలు రావడంతో విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.శాఖాపరమైన విచారణ అనంతరం ఐజీ స్థానచలనం కల్పిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఆయన స్థానంలో రామగుండం కమిషనరేట్ పరిధిలో టాస్క్ ఫోర్స్ సిఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న నీలం రవిని ఆసిఫాబాద్ టౌన్ సిఐగా నియమించారు.

## ఘనంగా గోరింటాకు సంబరాలు



ప్రజాపక్షం / పెంచికల్‌పేట : పెంచికల్‌పేట మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో ఆషాఢమాసం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా మహాసభ, మండల ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం తెలుగింటి ఆడపడుచుల సాంప్రదాయమని, దీనివల్ల ఆరోగ్యపరంగా సైంటిఫిక్‌గా కూడా ఎన్నో లాభాలు ఉన్నాయని మహిళా ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా ఉపాధ్యక్షురాలు గజ్జల జయలక్ష్మి, మహిళా సంఘం రాష్ట్ర సెక్రటరీలు కొడిపాక సాధన, పుల్లూరి శారద, యాంసాని నీలిమ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచకొండ సారిక, మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సిహెచ్‌పి సైడింగ్ విధానం అభినందనీయం

### కేంద్ర రైల్వే శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సయ్యద్ అబ్దుల్ రెహమాన్

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ ఏరియా సిహెచ్‌పిలో అమలవుతున్న బొగ్గు సైడింగ్, రేకుల లోడింగ్ విధానంపై కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సయ్యద్ అబ్దుల్ రెహమాన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన సింగరేణి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియా సిహెచ్‌పి సైడింగ్ పాయింట్‌ను సందర్శించి లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేకుల లోడింగ్ ప్రక్రియ సమర్థవంతంగా సాగుతుండటం అభినందనీయమన్నారు. లోడింగ్ వేగాన్ని మరింత పెంచేందుకు పలు సూచనలు చేశారు. దీనికి ముందు ఆయన గోలేటి, రామకృష్ణాపూర్ సిహెచ్‌పిల కూడా సందర్శించారు. అనంతరం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సూచనల మేరకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కృష్ణ ప్రసాద్, సురేష్, చంద్రలింగం, ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# యూరప్ వీసాల పేరుతో పక్కా స్కెచ్

నిర్మల్ జిల్లా కేంద్రంగా నకిలీ ఏజెంట్ల దందా!






**ప్రజా పక్షం/నిర్మల్ :** ఇంటి ఆర్థిక కష్టాలు తీర్చి, కన్నవారికి మంచి భవిష్యత్తును అందించాలనే ఆశతో వి దేశీ ప్రయాణాల వైపు అడుగులు వేస్తున్న నిరుద్యోగ యువతను నకిలీ ఏజెంట్లు నిలువునా ముంచుతున్నారు. ఒకప్పుడు కేవలం గల్ఫ్ దేశాల పేరిట జరిగే మోసాలు, ఇప్పుడు రూట్ మార్చి రష్యా, జర్మనీ, ఇజ్రాయెల్ వంటి యూరప్ మరియు ఇతర అభివృద్ధి చెందిన దేశాలకు విస్తరించాయి. నెలకు లక్షల రూపాయల జీతాలు సంపాదించవచ్చంటూ యువతకు రం గుల ప్రపంచం చూపిస్తున్నారు. నిర్మల్ జిల్లా కేంద్రం లో ప్రత్యేకంగా కొన్ని ట్రావెల్స్ ఏజెన్సీలను ఏర్పాటు చేసుకొని, గల్ఫ్ ఏజెంట్లతో చేతులు కలిపి ఈ దందాను నడిపిస్తున్నారు. ఫ్రీ వీసాల లభ్యత ఉన్నప్పటికీ ఆ సమాచారాన్ని దాచి పెట్టి, వీసాల పేరుతో భారీగా ప్ర చారం నిర్వహిస్తూ అమాయక ప్రజలను నమ్మిస్తున్నారు. కొందరు పోలీసులు సైతం వీరికి వత్తాసు పలకడం మోసగాళ్లకు మరింత కలిసివస్తోంది.

**విజిట్ వీసాలతో మోసం 200 మందికి పైగా బాధితులు :** ఈ నకిలీ ముఠాలు నమ్మకమైన విదేశీ ఏజెంట్లుగా చలామణీ అవుతూ మొదట యువకుల నుంచి పాస్‌పోర్టులను సేకరిస్తాయి. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఇప్పటివరకు దాదాపు 200 మందికి పైగా యువకులు ఈ విధంగా మోసపోయారు. ఉపాధి (వర్క్) వీ సాలకు బదులుగా కేవలం విజిట్ వీసాల మీద విదేశాలకు పంపించి, అక్కడ ఏదో ఒక కంపెనీలో చేరిపోవచ్చంటూ నమ్మిస్తున్నారు. ఉచితంగా వచ్చే వీసాలను రూ. 1.5 లక్షల నుండి రూ. 2 లక్షల వరకు భారీ ధరలకు అమ్ముకుంటున్నారు. వీసా ప్రక్రియ పూర్తయ్యాక ఒక్కొక్కరి నుంచి రూ. 20 లక్షల నుండి రూ. 30 లక్షల వరకు నగదు చెల్లించాలంటూ ముందుగానే రా తపూర్వక ఒప్పందాలు రాయించుకుంటున్నారు. యు వతకు ఇస్తున్న ఆఫర్ లెటర్లలో అత్యధిక భాగం నకిలీవేనని తెలుస్తోంది. కేవలం కొన్ని రోజుల్లోనే వీసా వ స్తుందని నమ్మబలికి, ఆ తర్వాత నెలల తరబడి కార్యాలయాల తిప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారు.

**పెద్దమనుషుల పంచాయితీలతోనే రాజీ వ్యూహం :** మోసపోయామని గ్రహించిన బాధితులు తమ డబ్బులను వెనక్కి ఇవ్వాలని నిలదీసినప్పుడు ఈ ముఠాలు మరో పక్కా వ్యూహాన్ని అమలు చేస్తాయి. బాధితులు చట్టాన్ని ఆశ్రయించకుండా ఉండేందుకు స్థానిక పెద్ద మనుషులతో పంచాయితీలు ఏర్పాటు చేస్తారు. కార్యాలయాల ఖర్చుల పేరిట బాధితులకు రావాల్సిన సొమ్ములో సగానికి పైగా కట్ చేసుకుని మిగిలిన కొద్ది పాటి మొత్తాన్ని చేతిలో పెడతారు. పోలీసుల సహకారం కూడా వీరికి తోడవ్వడంతో, కోర్టుల చుట్టూ తిరగడం ఇష్టం లేక చాలా మంది బాధితులు ఆ రాజీ పత్రాలపై సంతకాలు చేసి వెనుతిరుగుతున్నారు. చట్టపరమైన కేసులు నమోదు కాకపోవడం వల్లే ఈ నకిలీ ఏజెంట్ల ఆటలు సాగుతున్నాయి.

**సోషల్ మీడియాలో ఎర.. ఆశే ఆయుధంగా దందా** ఈ ముఠాలు యువతను ఆకర్షించడానికి వాట్సాప్ స్టేటస్‌లు, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో ఆకర్షణీయమైన ప్రకటనలు పోస్ట్ చేస్తున్నాయి. విదేశాల్లో భారీ జీతాలు, ఉచిత వసతి అంటూ సాగే ఈ ప్రచారం నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కరీంనగర్, మెట్‌పల్లి తదితర ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో విపరీతంగా సాగుతోంది. అత్యాశతో యువకులు తమ అసలైన పాస్‌పోర్టులను ఏజెంట్ల చేతుల్లో పెడుతున్నారు. పొలాలను తాకట్టు పెట్టి భారీగా అప్పులు చేసి ఏజెంట్లకు ఇస్తూ, చివరకు వీసాలు రాక,డబ్బులు పోయి అప్పుల ఊబిలో కూరుకుపోతూ రోడ్డున పడుతున్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుతోనే నేరాల నియంత్రణ



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** గ్రామాల్లో శాంతి భద్రతలను నెలకొల్పడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ఖానాపూర్ మండల ఎస్సై రాహుల్ గైక్వాడ్ అన్నారు.మండలంలోని దిలావర్ పూర్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామానికి చెందిన దాత ముద్దం సురేష్ ను ఆదివారం ఎస్సై రాహుల్ గైక్వాడ్ అభినందించి శాలువాతో సన్మానించారు. గ్రామ సర్పంచ్ చింతల మల్లేష్,ఉప సర్పంచ్ ఓరగంటి రాజేశ్వర్,గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు సంతోష్ గౌడ్ లు పాల్గొన్నారు.

## ఇంటింటికి చెత్తబుట్టల పంపిణీ

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో వార్డు సభ్యులు సాదు సత్యనారాయణ ఆదివారం తన సొంత ఖర్చులతో ఇంటింటికి చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో ప్రజలు ఆరుబయట చెత్తను పడవేయకూడదని, తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా బుట్టల్లో వేసుకొని గ్రామపంచాయతీ చెత్త బండి వచ్చినప్పుడు అందులో వేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సలీమ్, రత్నమాల పంచాయతీ సెక్రటరీ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/రేగోడు:** మండల కేంద్రంలో ఆదివారం కోత్వాల్ పల్లిలో గ్రామానికి చెందిన ఉప్పరి నర్సింలు మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న జిల్లా సగర్ సంఘం అధ్యక్షుడు సాయిలు కుటుంబాని 1100 వేలను ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాయిలు ఉపాధ్యక్షుడు శివ కుమార్ ప్రధాన కార్యదర్శి రాజు కోశాధికారి అంజన్న మోహన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## రేగోడ్‌లో వైభవంగా బోనాల పండుగ

**ప్రజాపక్షం/రేగోడు:** ఆషాఢ మాసం సందర్భంగా శుక్రవారం బోనాలు ఘనంగా జరిగాయ ముదిరాజ్ సంఘం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ దేవి పెద్దమ్మ తల్లి తుల్జా భావాని పోలేరమ్మ దేవి లకు వైభవంగా బోనాలు సమర్పించారు డప్పుల తో పోతురాజు విన్యాసాలతో మహిళలు బోనాలు ఆలయాల్లో సమర్పించారు బోనాలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## చింతకుంట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



**ప్రజాపక్షం/నర్సాపూర్:** ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని చిన్న చింతకుంట గ్రామ సర్పంచ్ సరిత మహేష్ గౌడ్ అన్నారు. ఆదివారం నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామంలో సిరి మెటర్నిటీ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముందుగా ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సరిత మహేష్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం సిరి మెటర్నిటీ నర్సింగ్ హోమ్, వైద్యులు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో వారి సిబ్బంది గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సరిత మహేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారని అన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి తమ గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేసినందుకు సిరి మెటర్నిటీ డాక్టర్ మహేష్ గౌడ్ తో పాటు వారి సిబ్బందికి గ్రామ సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెంటయ్య, వార్డు సభ్యులు సత్యం, కృష్ణ, నాగరాజు గౌడ్, నర్సింహా రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి శిక్షణకు సముందర్‌పల్లి సర్పంచ్ జంగం రాధిక ఎంపిక



**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** దిలావర్‌పూర్ మండలం సముందర్‌పల్లి గ్రామ సర్పంచ్ జంగం రాధిక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సర్పంచ్‌ల ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. గ్రామాభివృద్ధిపై ఆమె చూపుతున్న చొరవ, ప్రజా సమస్యల పరిష్కారంలో తీసుకుంటున్న చర్యలు, సమర్థవంతమైన పాలనకు గుర్తింపుగానే ఈ అవకాశం లభించినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు.జూలై 27 నుంచి 29 వరకు హైదరాబాద్‌లోని డా. ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి. ఇన్‌స్టిట్యూట్‌లో జరిగే ఈ శిక్షణలో గ్రామ పాలన, అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ పథకాల సమర్థ అమలు తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు. జంగం రాధిక ఎంపికపై గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## టిజిసిజిటిఎ అధ్యక్షుడిగా రఘునాథ్, కార్యదర్శిగా రమేష్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం (టిజిసిజిటిఏ) నిర్మల్ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడిగా భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన డాక్టర్ కె. రఘునాథ్, ప్రధాన కార్యదర్శిగా నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన శ్రీ కట్ట రమేష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికల ప్రక్రియకు ఎన్నికల అధికారిగా డాక్టర్ జె. భీమరావు వ్యవహరించారు.నూతనంగా ఎన్నికైన బాధ్యులను నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం. సుధాకర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గంగాధర్, టిజిఒప్రెసిడెంట్ డాక్టర్ పి.జి. రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. నిర్మల్, భైంసా కళాశాలల అధ్యాపకులు సూర్య సాగర్,రవి కుమార్, సుభాష్,అర్చన, శంకర్, శ్రీహరి, శ్రీనివాస్,దిలీప్,తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు




**ప్రజాపక్షం/బోథ్ :** జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వాగ్దేవి కళాశాలలో కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఈ. రాజశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ మరియు సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు.1999 కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్‌పై భారత సైన్యం సాధించిన చారిత్రాత్మక విజయాన్ని,భారత జవాన్లు ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలను కొనియాడారు.కార్గిల్ యుద్ధం లో వీరమరణం పొందిన పరమ్ వీర్ చక్ర గ్రహీతలు కెప్టెన్ విక్రమ్ బాత్రా, లెఫ్టినెంట్ మనోజ్ కుమార్ పాండే, గ్రెనేడియర్ యోగేంద్ర సింగ్ యాదవ్, రైఫిల్‌మ్యాన్ సంజయ్ కుమార్ సహా అమరవీరులందరికీ రెండు నిమిషాల మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వాగ్దేవి డిఫెన్స్ అకాడమీ కోచ్ డేవిడ్, అధ్యాపకులు ప్రశాంత్,మల్లిక, పాల్గొన్నారు.